క్లుప్తంగా

వంటపాత్రలు పంపిణీ



వంటపాత్రలు అందజేస్తున్న చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలం అదపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దకు సంబంధించి ప్రభుత్వం అందించిన కొత్త వంట పాత్రలను జిల్లా వ్యవసాయ కమిటీ నాయకులు, మాజీ సర్పంచ్ గొర్లె అప్పలనాయుడు చేతులమీదుగా శనివారం మిడ్డేమీల్స్ వర్కర్లకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జి.బాలకృష్ణ, పి.ఉదయ్ కుమార్, గొంటి గిరిధర్ ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేటిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై శనివారం అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలు అన్నారు. కార్యకర్తలు ఎస్.విజయ, బి విజయ, మంగ, నాయకులు కేకేనాయుడు పాల్గొన్నారు.

ఏఆర్ పోలీసులు రక్తదానం



రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎచ్చెర్ల ఆర్మ్‌డు రిజర్వు పోలీసులు శనివారం రక్తదానం చేశారు. స్థానిక కమ్యూనిటీ హాల్లో వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సూచన మేరకు శిబిరాలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం శ్రీకాకుళం రిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు పోలీసులు, అధికారులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విఠలేశ్వర్, డాక్టర్ సీహెచ్ విజయకుమార్, ఆర్ఐలు ఉమామహేష్, సురేష్ పాల్గొన్నారు.

గోవిందనగర్‌కాలనీలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: గోవిందనగర్ కాలనీలోని రాజరాజేశ్వరి దేవి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మహాన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మొదలవలస ఉషారాణి ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని చక్కగా అలంకరించారు.

భక్తిశ్రద్ధలతో సముద్ర స్నానాలు



బందరువానిపేట తీరంలో సముద్ర స్నానాలు

గార: బందరువానిపేట సముద్రంలో భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో పౌర్ణమి స్నానాలచరించారు. గౌరీ పౌర్ణమి వేళ ఇంటి ఆడపిల్లలను పిలిచి ఉత్సవం జరిపించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. కళింగపట్నం మెరైన్ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో సిబ్బంది గస్తీ నిర్వహించారు.

విద్యార్థులకు పోటీలు



పోటీలు నిర్వహిస్తున్న ఏఎస్ఐ

శ్రీకాకుళం క్రైమ్ : మహిళలు, బాలికలపై లైంగిక దాడుల నివారణకు మన వంతు పాత్ర పోషించాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బలివాడ గణేష్ అన్నారు. పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా శనివారం టీపీఎం, ప్రభుత్వ బాలికోన్నత, ప్రభుత్వోన్నత, భాష్యం, నారాయణ, శాంతినికేతన్, 80 ఫీట్‌రోడ్డు సమీపంలో నారాయణ, ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామాలు, భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి.

ప్రజారోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

• ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: అర్జునవలసలో మందులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి



గార: పోషకాహార కిట్ అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

రణస్థలం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రక్షణ కవచంలా నిలుస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అర్జునవలస గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రావాడ పీహెచ్‌సీ వైద్యుడు ధర్మాన చైతన్య అధ్వర్యంలో జరిగిన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సురక్షలో భాగంగా మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నారన్నారు. అవసరమైన వారికి విలువైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 335 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, మహిళా సమైక్య అధ్యక్షురాలు రామిశెట్టి లక్ష్మి, నాయకులు కామరాజు, చిల్లా వెంకటరెడ్డి, అర్జునవలస సర్పంచ్ లక్ష్మీరామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గురాన ప్రసాద్, నాయకులు రామిశెట్టి మహేష్, అధికారులు ఉన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలి

ఎచ్చెర్ల/ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి వ్యక్తి సరైన వైద్యం పొంది ఆరోగ్యంగా ఉండాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. అజ్జరాంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు బోర సాయిరాం, స్థానిక సర్పంచ్ బోర శ్రవంతి, ఎంపీటీసీ సభ్యుడు బోక గోవిందరెడ్డి, నాయుకులు నేతింటి సత్యన్నారాయణ పాల్గొన్నారు.

గార: ప్రజారాగ్యోనికి ప్రాధాన్యతనిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. శనివారం రామచంద్రాపురం పంచాయతీలో నిర్వహించిన శిబిరంలో ఆయన మాట్లాడుతూ నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, అంబటి చినబాబు, కొయ్యాన నాగభూషణం, అరవల రామకృష్ణ, ఊట అప్పలనాయుడు, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

‘ప్రాధాన్యత కేసులపై దృష్టి పెట్టండి’



ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సీఐ ఆదాం

శ్రీకాకుళం క్రైమ్: ప్రాధాన్యత కేసులపై పోలీసులు దృష్టి సారించాలని, రౌడీషీటర్లపై ఉండే పెండింగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలని, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలని ఎస్పీ జీఆర్ రాధిక అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో సెప్టెంబరు నెలలో నమోదైన కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమక్షంలో ఎస్పీ రాధిక నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. యాక్టివ్‌గా ఉన్న రౌడీషీటర్లపై కన్నేసి ఉంచాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ఏవైనా కేసుల్లో రౌడీషీటర్లు భాగస్వాములుగా ఉంటే ప్రాధాన్యతా క్రమంలో అలాంటి కేసులు పరిష్కరించాలని అన్నారు. దర్యాప్తు చేయాల్సిన తీరు గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ఆస్తి నేరాల ఛేదన, నియంత్రణ, కేసుల దర్యాప్తు వేగవంతం వంటి పలు అంశాలపై ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరిలో కాశీబుగ్గ సబ్ డివిజన్ డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి, సీఐ ఆదాం, ఎస్ఐలు అమీర్ ఆలీ, ఖాదర్ బాషా, ఎస్.బాలరాజు, ఎల్.రామకృష్ణ, ఎ.కోటేశ్వరరావు, జి.అప్పారావు, ఎం.యాషిన్, వై.మధుసూదన్ రావు, బి.హైమావతి, ఎస్.చిరంజీవి, ఎ.విజయ్‌కుమార్, ఎ.రామారావు, రవికుమార్‌లు ఉన్నారు.

ప్రపంచానికి జీవన మార్గం రామాయణం

శ్రీకాకుళం కల్చరల్: రామాయణ మహాకావ్యం ప్రపంచానికి జీవన మార్గంగా నిలుస్తోందని, దాన్ని రచించిన వాల్మీకి ఆది కవిగా అవతరించారని గాయత్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో వాల్మీకి జయంతి సందర్భంగా శ్రీరామ–సీతమ్మ ధర్మ సంవాదంపై శనివారం ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ నిక్కు అప్పన్న, పి.అప్పలకొండ, నిష్టల నర్సింహమూర్తి, ఎం.వెంకటరమణ, అప్పారావు, వెంకటరావు, ఉమాదేవి, సరస్వతి, సుగుణ, సత్యవతి పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న మందిరం సభ్యులు

సేవలకు చిరునామా రెడ్‌క్రాస్



కార్యక్రమం ప్రారంభిస్తున్న రెడ్‌క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.కె.పరిడా

శ్రీకాకుళం కల్చరల్: స్వచ్ఛంద మానవతా సంస్థ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అని రెడ్‌క్రాస్ జనరల్ సెక్రటరీ ఎ.కె.పరిడా అన్నారు. శనివారం అంబేడ్కర్ ఆడిటోరియంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాభావం గల ప్రతిఒక్కరూ రెడ్‌క్రాస్ సభ్యత్వం పొందాలన్నారు. సభ్యుల పరంగా రాష్ట్రం మొదటి స్థానంలో శ్రీకాకుళం ఉందన్నారు. ఏపీ రెడ్‌క్రాస్ మొబైల్ యాప్ ద్వారా సభ్యులుగా చేరవచ్చన్నారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మాట్లాడుతూ జెఆర్‌సీ/వైఆర్‌సి మిలియన్ వలంటీర్ల నమోదు కార్యక్రమం శ్రీకాకుళంలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.శ్రీధర్ రెడ్డి, జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు, రాష్ట్ర ట్రెజరర్ సీహెచ్.వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, డాక్టర్ కె.సుధీర్, కె.దుర్గా శ్రీనివాస్, నిక్కు అప్పన్న, నిక్కు హరిసత్యనారాయణ, కల్యాణ చక్రవర్తి, శ్రీకాంత్, నూక సన్యాసిరావు, బి.చిన్మయరావు, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో గౌరీ పౌర్ణమి సందడి



ఫరీదుపేటలో నందీశ్వరుడిని ఊరేగిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల్లో గౌరీ పౌర్ణమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఫరీదుపేట, కొత్తపేట, పొన్నాడ, బొంతలకోడూరు గ్రామాల్లో శనివారం సందడి నెలకొంది. గౌరీ, నందీశ్వరుల విగ్రహాల ఊరేగింపులు వైభవంగా నిర్వహించారు. పలు వేషాలు, ఆధ్యాత్మిక ప్రదర్శనలు అలరించాయి.

నందెన్న ఉత్సవాలు ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధిలో ఉమా జఠలేశ్వరస్వామి దేవాలయంలో నందెన్న గౌరీదేవి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. అర్చకులు అశ్వినీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో నందెన్న, గౌరీదేవీలను ప్రతిష్ఠించారు.

ఈక్రాప్ నమోదులో మార్పులు, చేర్పులు



ఎచ్చెర్ల: పెద్దలింగాలవలసలో గ్రామసభ నిర్వహిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల: రైతులకు రైతు భరోసా కేంద్రాల్లో ఈక్రాప్ నమోదులో మార్పులు, చేర్పులు ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని అగ్రికల్చర్ అసిస్టెంట్ పద్మావతి తెలిపారు. లావేరు మండలం పెద్దలింగాలవలస గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఈక్రాప్ నమోదు మార్పులు, చేర్పులు చేపట్టేందుకు శనివారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాయకులు గొర్లె సూర్యనారాయణ, లుకలాపు పెద్దఅప్పలనాయుడు, చందక నాగరాజు, లుకలాపు చంటి, పెరుమాళ్ల రమణ, పతివాడ గురినాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

రణస్థలం: మందసలో నవంబర్ రెండో తేదీన ప్రారంభించనున్న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను, 15న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల నాయకులు సీహెచ్ అమ్మన్నాయుడు, వెలమల రమణ కోరారు. రణస్థలంలో సీపీఎం ప్రజా రక్షణ భేరి పోస్టర్లను, ప్రజా ప్రణాళికను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు కె.గురునాయుడు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త కిరణ్

ఎచ్చెర్ల: వరిపంటలో తెగుళ్ల నివారణకు అధికారులు సలహా మేరకు చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ అన్నారు. లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంట్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరిలో పాముపొడ, ఆకుముడత తెగుళ్లు, ఎలుకల సమస్యలు ఉన్నాయన్నారు. పాముపొడ తెగులు నివారణకు హెక్సాకొనజాల్ రెండు మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఆకుముడత తెగులు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి, కాటుక తెగులు నివారణకు 50 శాతం వెన్నుపైకి వచ్చిన తరువాత ప్రోపికోనోల్ ఒక ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధులు తిరుమలరావు, రాజారావు, మాజీ ఎంపీపీ రాజీనాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పూర్ణిమ ఉన్నారు.

పంటల బీమా వర్తింపజేయాలని వినతి



జేడీ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముద్దాడ గ్రామ నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ పరిసర ప్రాంతాల్లో నారాయణపురం కుడికాలువ నుంచి సాగునీరు అందక, వర్షాలు అనుకూలించక పంటలు నష్టపోయామని రైతులు అన్నారు. ఈ మేరకు వైస్సార్‌సీపీ నాయకుడు బెండు రామారావుతోపాటు మరికొంత మంది నాయకులు వ్యవసాయ శాఖ జేడీ కె.శ్రీధర్‌ను వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం కలిసి పంటల బీమా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎచ్చెర్ల వ్యవసాయశాఖ అధికారి వై.సురేష్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని జేడీ చెప్పారు. క్షేత్ర పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు.

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం



వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాధిక



మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న జేసీ ఎం నవీన్

శ్రీకాకుళం క్రైమ్ : మహర్షి వాల్మీకి జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయమని ఎస్పీ జీఆర్ రాధిక అన్నారు. ఆమె శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన మహాకావ్యం రామాయణం అని అన్నారు. రామాయణ కావ్యం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పెంపొందించుకోవాలన్నారు. అంతటి గొప్ప కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షిని స్మరించుకోవడం మనందరి గురుతర బాధ్యత అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, డీఎస్పీలు బాలరాజు, వై.శృతి, జి.నాగేశ్వరరెడ్డి, డి.బాలచంద్రరెడ్డి, సీహెచ్‌జీవీ ప్రసాదరావు, ఎస్.వాసుదేవరావు, విజయ్‌కుమార్, ఏవో గోపీనాథ్, జిల్లావ్యాప్తంగా ఉన్న సీఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో

శ్రీకాకుళం పాతబస్టాండ్: వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రామాయణంలో వేల శ్లోకాలు రాశారని, తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని, అందుకే వాల్మీకి అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, డీఆర్‌డీఏ పీడీ విద్యా సాగర్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, బీసీ సంఘ నాయకులు పి.చంద్రపతి రావు తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనుల పరిశీలన

జి.సిగడాం: పెంట, సీతంపేట, నక్కపేట గ్రామాల్లో చేపడుతున్న జల్‌జీవన్ మిషన్ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపడుతున్న కుళాయి ఏర్పాటు పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పున్నాన అక్కలనాయుడు, భూపతి సురేష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

కొంగరాంలో పశువైద్య శిబిరం

ఎచ్చెర్ల క్యాంపస్: పశు సంవర్థక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంగరాం గ్రామంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు సాయిప్రసాద్ పశువులకు గర్భకోశ, చూడు పరీక్షలు నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రాజారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు అందిస్తున్న ప్రోగ్రాం మేనేజర్ త్రినాథరావు

శ్రీకాకుళం రూరల్: పెద్దపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా దృష్టిలోపం ఉన్న 24 మంది విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ కె.త్రినాథరావు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కే దాస్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యం–సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, ఆప్తాలమిక్ అధికారులు డి.రాజశేఖర్ రెడ్డి, కె.ఈశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం అవసరం



విద్యార్థులు వేసిన చిత్రాలతో కమిషనర్

శ్రీకాకుళం/శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు అన్నారు. శాంతినగర్ కాలనీలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద లయన్స్ క్లబ్ హర్షవల్లి ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో చిన్నారులకు చిత్రకళ పోటీలు నిర్వహించారు. విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కరణం శోభారాణి, హారికా ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, కిరణ్‌కుమార్, వావిలపల్లి జగన్నాథంనాయుడు, ఎస్.జోగినాయుడు, రౌతు శ్రీనివాసరావు, గణపతి, పద్మజ, సాయిబాబా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య కైంకర్యాలు, కుంకుమ పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

స్కూల్‌గేమ్స్ పోటీలకు పరిశీలకుడిగా రమణ



ఎస్.వి.రమణను అభినందిస్తున్న డీఈవో

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ వాలీబాల్ పోటీలకు పరిశీలకులుగా జిల్లాకు చెందిన ఎస్.వి.రమణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి ఉత్తర్వులు వెలువరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు జీటీడబ్ల్యూ స్కూల్ వేదికగా వచ్చే నెల 9 నుంచి 11 వరకు అండర్–14 బాలబాలికల వాలీబాల్ చాంపియన్‌షిప్–2023 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు గార మండలం కొర్ని జెడ్పీహెచ్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా డీఈవో కె.వెంకటేశ్వరరావు శనివారం తన చాంబర్‌లో అభినందించారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు ఉత్సవం



ప్రసంగిస్తున్న మతగురువు తౌసిఫ్ రజా

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని ప్రకాష్‌నగర్ కాలనీలో హజరత్ బంగేషా ఆస్థానం వద్ద మాజీ కౌన్సిలర్, మురవలి ఎంఎ.రఫీ ఆధ్వర్యంలో గ్యార్వీ షరీఫ్ (ఉరుసు) ఉత్సవం శనివారం నిర్వహించారు. మతగురువు తౌసిఫ్ రజా మిస్బాయి, జామియా మసీద్ ఈమామ్ ముఫ్తీ జియాపుర్ రెహమాన్, హుస్సేని మసీద్ ఇమామ్ హఫీజ్ సుల్తాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అనంతరం లంగర్ విందు ఏర్పాటు చేశారు.

రెండో రోజూ కొనసాగిన ఆర్టీసీ దీక్షలు



దీక్షలో కూర్చున్న ఆర్టీసీ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదోన్నతులు భర్తీ చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కార్యదర్శి ఎం.వి.ఆర్.మూర్తి డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఎన్ఎంయూ ఆధ్వర్యంలో రెండో రోజైన శనివారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ పీడీ 1/2019 సర్క్యులర్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఒకటో డిపోకు చెందిన ఎన్ఎంయూ నాయకులు ఎం.భారతి, ఎ.కళ్యాణి, పి.చంద్రకళ, ఎ.సునీత, ఎంఎస్ఏ రావు, పి.వి.రమణ, బి.తవిటినాయుడు, కె.జె.మన్మథరావు, బి.లక్ష్మణరావు, జి.ఎస్.ప్రసాద్, శ్రీకాకుళం రెండో డిపో నాయకులు ఎం.సూర్యప్రకాష్, బి.జి.రావు, కె.సోములు, వి.ఎస్.బాబు, జి.జి.ఆర్.పి.రావు, టి.గోపి, టి.కృష్ణవేణి, కె.శ్రీదేవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ జోనల్ కోశాధికారి ఎం.వి.రమణ, జోనల్ ఉపాధ్యక్షుడు రాజు, జిల్లా కార్యదర్శి వై.అప్పయ్య, ఆర్.వి.రావు తదితరులు పాల్గొన్నారు.